తెగిన కొండ కాలువ

- రోడ్డుపై ప్రవహించిన నీరు
- రాకపోకలు అస్తవ్యస్తం

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ఎడ తెరిపి లేని వర్షంతో గంగాధర నెల్లూరు మండలంలో పలు గ్రామాల్లో రాకపోకలు అస్తవ్యస్తంగా మారాయి. సుమారు మూడేళ్ల క్రితం కురిసిన వర్షాలకు ఆవల కొండ కాలువ తెగిపోయింది. ఆ తెగిపోయిన కాలువను మూడేళ్లయినా రిపేర్లు చేయలేదు. దీంతో గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి కొండ కాలువ తెగిపోయి నీరు రోడ్డుపై మడుగులా ప్రవహించింది. ఆవల కొండ ఐజెడ్ఎం స్కూల్, కండ్రిగ దళితవాడ వద్ద తారు రోడ్డుపై వర్షపు నీళ్లు రోడ్డుపై మడుగులా ప్రవహించింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు స్తంభించాయి. వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. తూగుండ్రం గ్రామంలో చెరువు మొరవ పారింది. దీంతో చెరువు మొరవ కట్ట కొంత డ్యామేజ్ అయింది.



తెగిన చెరువు మొరవ

అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలి

- 30న నిరసనను జయప్రదం చేయండి
- వామపక్ష నాయకుల పిలుపు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలని వామపక్ష నాయకుల డిమాండు చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కోరుతూ ఈ నెల 30వ తేదీ చేపట్టనున్న జాతీయ నిరసన కార్యక్రమంలో భాగంగా చిత్తూరులో నిర్వహించనున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజన్ చిత్తూరు సిపిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహిం చిన వామపక్షాల సమావేశంలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. బాధ్యతా యుతమైన దేశ హోం మంత్రిగా ఇలా మాట్లాడడం దారుణం అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల ఆగ్రహాలు, నిరసనలు వెల్లు వెత్తినా అమిత్ షాను ప్రధాని మోడీ వెనకేసుకు రావడం భారతీయులకు తల వంపు అన్నారు. ఇలాంటి మతోన్మాద శక్తులు అధికారంలో ఉండడం దేశానికి దురదృష్టకరమన్నారు. మొన్నటి ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగం రద్దు చేస్తామని ప్రత్యక్షంగా ప్రచారం చేసిన ఈ మతోన్మాదులకు ప్రజలు బుద్ధి చెప్పినా ఇతర రాష్ట్రాల మద్దతుతో అధికారంలోకి వచ్చి రెచ్చిపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 30వ తేదీ జిల్లాలో నిర్వహించే నిరసనను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలసుబ్రహ్మణ్యం, దాము, సీపీఐ జిల్లా నాయకులు దాసరి చంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం చిత్తూరు జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

బాబువి బూటకపు హామీలే

- మాట తప్పిన ప్రభుత్వం
- విద్యుత్ ఛార్జీల బాదుడు వద్దు
- వైసిపి 'పోరుబాట'లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

ప్రజాశక్తి -పుంగనూరు: బాబువి అన్ని బూటకపు హామీలేనని టిడిపి అధికారంలోకి వచ్చినా ఛార్జీలు పెంచేది లేదని మాట ఇచ్చి ఇప్పుడు ప్రజల నుండి విద్యుత్ ఛార్జీల పేరుతో దోచుకోవడం ఏమిటని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసిపి శుక్రవారం చేపట్టిన పోరుబాట స్థానిక వైయస్సార్ విగ్రహం నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు నిరసన తెలిపారు. ర్యాలీలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలపై మోపిన రూ. 15485.36 కోట్ల ఛార్జీల బాదుడును తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగింపు తో పాటు గా రైతులకు వ్యవసాయ పంపు సెట్టు కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు.రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల బాదుడుతో ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందన్నారు. చంద్రబాబు గతంలో కడప తో సహా అనేక చోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచబోమనిమాట ఇచ్చి ఇప్పుడు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. మరో పక్క ఎస్సీ, ఎస్టి లకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కూ మంగళం పాడుతున్నారన్నారు. వారికీ ఉచిత విద్యుత్ కొనసాగించాలని కోరారు. వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్లు కూడా వెంటనే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ హలీం బాషా, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పూతలపట్టులో

పూతలపట్టు: పూతలపట్టు సబ్ స్టేషన్ ఎదుట వైసీపీ నేతలు నిరసన తెలిపారు. పెంచిన బకాయిలను వెంటనే తగ్గించాలని కోరారు. అనంతరం ఏ ఈ నరసింహులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్, వైసిపి నాయకులు బాబు రెడ్డి, ధనంజయ రెడ్డి, కుమార రాజా, గౌహతి రెడ్డి, రాజారత్నం రెడ్డి, సుధాకర్ రెడ్డి, జయచంద్రారెడ్డి, దేవిక పాల్గొన్నారు.

వెదురుకుప్పం, కార్వేటినగరం: ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని జీడీనెల్లూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంపీపీ లతాబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో ఆరు మండలాల నాయకులతో కలిసి విద్యుత్ బిల్లుల పెంపుపై శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఏడీఈకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్లు శేఖర్‌రాజు, మణి, పద్మనాభరెడ్డి, విజయకుమారెడ్డి, జెడ్పీటీసీలు అన్భళగన్, సుకుమార్, ఎంపీపీ లతబాలాజీ, వైఎస్ ఎంపీపీలు హరిబాబు, బట్టే సుబ్రమణ్యం, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు వేల్కూరు బాబురెడ్డి, లోకనాధరెడ్డి, చందురాజు, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ గురవారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మహా సముద్రం సురేష్రెడ్డి, సురేంద్రరెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ. మునిరాజరెడ్డి, దూదిమోహన్, జనార్ధన్, కుప్పయ్య, పురంధర్, మురగయ్య, శేషాద్రి, శివప్రకాష్ మొదలియార్ పలువురు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: ఎన్నికల ముందు అబద్ధ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడం దారుణంగా ఉందని వైసిపి నాయకులు ఎంసి విజయానంద రెడ్డి అన్నారు. స్థానిక వివేకానంద విగ్రహం నుండి గాంధీ రోడ్డులోని ఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు కార్పొరేషన్ నాయకులు , గుడిపాల , చిత్తూరు రూరల్ మండల నాయకులు , రైతులు , విద్యార్థులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చిత్తూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు ఎంసి విజయానందరెడ్డి

కార్వేటినగరంలో

వైసిపి శ్రేణుల వాగ్వాదం

పోలీసులు, వైసిపి శ్రేణుల మధ్య వాగ్వాదం

కుప్పం టౌన్ : రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచడం ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విరుచుకుపడ్డాయి. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నిరసనకు పిలుపునిచ్చింది. వైసిపి అధిష్టానం పిలుపుమేరకు కుప్పం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో కుప్పం పట్టణంలో నిరసన నిర్వహించారు. ముందు వారు పట్టణంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ర్యాలీగా బయలుదేరి రెస్కో కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ మూకుమ్మడిగా కార్యాలయంలో ప్రవేశించడానికి వైసిపి శ్రేణులు ప్రయత్నించగా కుప్పం పట్టణ పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్సీ భరత్‌తో పాటు స్థానిక వైసిపి నాయకులు విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తిస్తూ వాగ్వాదానికి దిగినట్టు తెలిసింది. వాగ్వాదం అనంతరం ఎమ్మెల్సీ తో పాటు కొంతమంది నాయకులకు మాత్రమే కార్యాలయంలోనికి ప్రవేశానికి అనుమతి ఇస్తామని, మూకుమ్మడిగా కార్యాలయంలోనికి ప్రవేశించడం కుదరదని పోలీసులు తేల్చి చెప్పారు. వాగ్వాదం అనంతరం వెనక్కు తగ్గిన వైసిపి శ్రేణులు చిత్తూరు ఎమ్మెల్సీ తో పాటు కొంతమంది మాత్రమే రెస్కో అధికారులను కలిసి వినతి పత్రం అందించారు.

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -గుడిపల్లి: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం దొరస్వామి ఘన నివాళులర్పించారు. మన్‌మోహన్ సింగ్ దేశ ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, ఆచార్య వి కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కె శ్యామల, ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు మాజీ ప్రధాని చిత్రపటానికి నివాళులు అర్పించారు.

మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న ద్రావిడ విశ్వవిద్యాలయం విసి దొరస్వామి

నూతన సంవత్సరం ఏర్పాట్లపై సమీక్ష

నూతన సంవత్సరం ఏర్పాట్లపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీ మోహన్

ప్రజాశక్తి -ఐరాల: కాణిపాకం వినాయక ఆలయంలో 2025 వ సంవత్సరం సందర్భంగా స్వామి వారి దర్శనార్థం అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి మణికంఠ చందోలు, దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో పనిచేసి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 1 వ తేదీన ఎంతమంది భక్తులు వచ్చినా తగిన ఏర్పాటు చేసి సౌకర్యవంతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు చేయడానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎస్పి మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ప్రదేశాల్లో, క్యూ లైన్‌లో ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. సమావేశానికి ముందు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వి కృష్ణారెడ్డి, ధనంజయ, ఐరాల తహశీల్దారు, మహేష్ సీఐ, శ్రీధర్ నాయుడు, అన్ని శాఖల అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి

జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టి కృషి చేయాలని కలెక్టర్ అధికారులను సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లా సచి వాలయం లోని సమావేశపు మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన, ఎస్పి మణికంఠ చందోలుతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలో భాగంగా బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలలో సత్వరమే ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునేలా జాతీయ రహదారుల అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. జిల్లా అన్ని మున్సిపాల్టీలలో సమస్యాత్మక జంక్షన్స్, స్కూలు జోన్లు, కాలేజీలు, హాస్పిటల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు లైటింగ్, రంబుల్ స్టిక్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిష నర్లను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 24 బ్లాక్ స్పాట్స్ జాతీయ రహదారుల్లో వున్నాయని, ప్రమాదాలు నివారణపై నేషనల్ హైవే చేపట్టవలసిన చర్యలపై గతంలోనే తగు ఆదేశాలు ఇచ్చామని అందుకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లాలో 2024 నవంబర్ వరకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 693 కేసులు నమోదు కాగా అందులో 364 మంది మృతి చెందారని తెలిపారు. రోడ్డు ప్రమా దాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాల ద్వారా 117 మంది మరణించారని, ద్విచక్ర వాహనాలను నడిపేవారు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రాణాలు కాపాడుకోవడంపై శ్రద్ధ పెట్టాలని హెల్మెట్ ధారణపై అవగాహన పెంచాలని రవాణా శాఖ, పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జాతీయ రహదారులైన– 42, 69, 40, 140,716,71,75,716 (ఎ) ల ద్వారా 349.3 కిలోమీటర్లు, జాతీయ రహదా రులతో పాటు 347.9 కిలో మీటర్లు రాష్ట్ర రహదారులు వున్నాయని జాతీయ రహదారులలో ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్టిక్, సోలార్ లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటు చేసేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ లలో ప్రమాదాలకు కారణాలు, నివారణ చర్యలపై పోలీసు శాఖ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి బ్లాక్ స్పాట్‌ను వివరిం చారు. జిల్లాలో అత్యధికంగా జాతీయ రహ దారుల వద్ద సైన్ బోర్డులు లేక పోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంచు కారణంగా ప్రమాదాలు అధికమయ్యే అవకాశాలు వున్నాయని, లైటింగ్ లేని చోట లైట్లు ఏర్పాటు చేయాలని రోడ్డు మలుపులు వున్న ప్రదేశాల్లో సైన్ బోర్డులు, జంగల్ క్లియరెన్స్ వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఎస్పి మాట్లాడుతూ జాతీయ రహదారుల అధికారులు ప్రమాదాల నివారణకు తీసు కుంటున్న చర్యలను వేగంతం చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని, క్షతగాత్రులకు ఏడు రోజుల వరకు రూ.1.5 లక్షలు నగదు రహితంగా చికిత్స అందించే పథకంపై అవగాహన కల్పించా లన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వారి ప్రాణాలకు ముప్పు అనే అంశంపై అవగాహన పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌టీఓ నిరంజన్ రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టరు సుధారాణి, డి సిహెచ్ఎస్ డాక్టరు ప్రభావతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో వరలక్ష్మి

నెలాఖారులోపు పది సిలబస్ పూర్తి చేయాలి

- ఉపాధ్యాయులకు డీఈవో ఆదేశం

ప్రజాశక్తి -పలమనేరు: ఈ నెలాఖరు లోపు పదవ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయాలని డీఈవో వరలక్ష్మి ఉపాధ్యాయు లను ఆదేశిం చారు. పలమనేరు డివిజన్‌కు సంబంధించి పది మండలాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులకు శుక్రవారం మధ్యాహ్నం పలమనేరులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో వరలక్ష్మి మాట్లాడుతూ నెలాఖారు లోపల సిలబస్ పూర్తి చేయాలని డిఇఓ వరలక్ష్మి ప్రాధానోపాధ్యాయులను ఆదేశించారు. జనవరి నుండి పదో తరగతి క్లాసు పిల్లలకి రివిజన్ చేయాలని వారికి నిర్వహించే తరగతులకు సంబంధించి సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించరు. జనవరి 6వ తేదీ లోపు పరీక్షపై చర్చ కార్యక్రమాలను పూర్తి చేయడానికి తగిన ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. రిటైర్‌మెంటు వివరాలను అందించడంతో పాటు టీచర్స్, స్టూడెంట్స్ అటెండెన్స తప్పని సరిగా వేయాలని, వర్షాలు పడే ప్రాంతాలలో ఉండే పాఠశాలలు బాగా ఉండే తరగతి గదిలోనే పిల్లలను కూర్చోబెట్టాలని ,మారుతున్న వాతావరణాలకు సంబంధించి పిల్లలు జ్వరాలు, వ్యాధులు రాకుండా ఏ విధంగా సంరక్షించుకోవాలనే విషయంలో పిల్లలకు , వారి తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల విద్యాశాఖ అధికారులు పి లీలారాణి మేడం , సి బాలసుందరం , గంగవరం విద్యాశాఖ అధికారి వేణుగోపాల్, చిత్తూరు జిల్లా హై స్కూల్ హెచ్ఎంస్ అసోసియేషన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ భవనాల పరిశీలన

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని కడా పీడీ వికాస్ మరమత్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపకులపతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల, ఇంజనీర్ రఘుపతి లతో కలిసి విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన భవనాలను పరిశీలించారు. అనంతరం విశ్వవిద్యాలయ అధికారులు మాట్లాడుతూ కుప్పం యువతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి విశ్వవిద్యాలయంలో నూతన భవనాలను నిర్మించినట్లు తెలిపారు. జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటనలో భాగంగా ఈ భవనాలను ప్రారంభించానున్నారని, వాటి స్థితిగతులను కడా పీడీ పరిశీలించినట్టు తెలిపారు.

ద్రావిడ విశ్వవిద్యాలయ నూతన భవనాలను పరిశీలిస్తున్న కడా పీడీ వికాస్ మరమత్

చినుకుతో కునుకు కరువు

- గతుకుల రోడ్లపై వర్షపు నీరు
- వాహన చోదకుల పాట్లు
- పేరుకుపోతున్న వ్యర్థాలతో దుర్గంధం
- వెంటాడుతున్న జ్వరాల భయం

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: శుక్రవారం ఉదయం కూడా ఆగని వర్షం ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. గతుకుల రహదారిపై వర్షపు నీరు నిండడంతో వాహన చోదకులు, పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కారణంగా వ్యర్థాలను తొలగించకపోవడంతో పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు అధికమై వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

చిత్తూరు నగరంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు నగరం మొత్తం జలమయమైంది. చిత్తూరు పరిసర ప్రాంతాలైన ప్రాంతాలైన కామేశ్వరినగర్, కృష్ణానగర్, దొడ్డిపల్లి, సాంబయ్యకండ్రిగ, మొదలైన ప్రాంతాలలో రోడ్లు వేయక పోవడంతో గుంతలు, గతుకులలో వర్షపు నీరు చేరి రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో నగర వాసులు నానా తంటాలు పడుతున్నారు. వాహన దారులు పడరానిపాట్లు పడుతున్నారు. పాదచారులు తడిచి ముద్దయి వారి గమ్యాలకు చేరుకోవాల్సి వస్తోంది. కాలువలు, డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు ఎక్కడికక్కడ ఆగిపోయి సక్రమంగా వెళ్లకుండా లోతట్టు ఇళ్లలోకి వెళ్లడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలతో పేరుకుపోయి. ప్రధాన రహదారితో పాటు ఇతర ప్రాంతాల రోడ్లపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. దోమలకు ఆవాసాలుగా మారుతూ నగరవాసులను వ్యాధుల భయం వెంటాడుతోంది. వర్షాలు తరచూ పడడంతో పారిశుధ్యం, డ్రైనేజీలు పరి శుభ్రంగా లేక పోవడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. సంబంధిత అధికారులు సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు.

వర్షంతో బురదమయంగా మారిన నగర పరిసర ప్రాంతాల రోడ్లు

రిటైర్డు టీచరు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

దామోదరం సేవలు అభినందనీయం: హెచ్‌ఎం

ప్రజాశక్తి - కార్వేటినగరం : సోషియల్ అసిస్టెంటు దామోద రం సేవలు అభినందనీయమని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం సుప్రసన్న పేర్కొన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంటుగా పని చేసిన పి దామోదర్ ఉద్యోగ విరమణ సన్మాన సభకు గురుమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ దామోదరం సేవలు అభినంద నీయమన్నారు. గురుమూర్తి మాట్లాడుతూ గత 31 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో మంచి స్నేహితునిగా మెలిగి అందరి మన్ననలు పొందారన్నారు. పాలసముద్రం, శ్రీ రంగరాజపురం, కార్వేటినగరం మండలాలలో ఆయన పని చేశారని పుష్పలత పేర్కొన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవల ను గుర్తు చేశారు. శ్యామల దంపతులను ఉపాధ్యాయ బృందం గజమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లయ్య, జ్యోతి, ఢిల్లీ బాబు, యుటిఎఫ్ నాయకులు వేణుగోపాల్, ఎస్టియు అధ్యక్షులు దేవయ్య, వెంకటేష్, వెంకటరత్నం, శోభన్, బాబు, రంగయ్య, నాగరత్నం పాల్గొన్నారు.

లిస్ట్ ప్రకారం సమస్యలు పరిష్కారం: ఎంపీడీవో

మాట్లాడుతున్న ఎంపిడివో రెడ్డిబాబు

ప్రజాశక్తి -తవణంపల్లి: ఎస్‌సి పాపులేషన్‌కు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి సచివాలయంలోనూ లిస్ట్ ప్రకటించామని దీనిపై ఎస్‌సి ప్రజలు గ్రీవెన్స్‌లో తెలిపితే 31 తేది లోపు ఈ గ్రీవెన్స్‌ను పరిష్కరిస్తామని తవణంపల్లి ఎంపీడీవో ఎన్ రెడ్డిబాబు ప్రతి సచివాలయానికి తెలిపారు. ప్రజలు సమస్యల పరిష్కార కోసమే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో ఎం రెడ్డి బాబు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎస్‌ఐ

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్‌ఐ నాగసౌజన్య పేర్కొన్నారు. చిత్తూరు తపోవనంకు ఎదురుగా ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ప్రతి నెలా నిర్వహించే వినూత్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాలికల హక్కులపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా బాలికలు బాగా చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. బాలికల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు మన దేశంలో అమలువుతున్నాయన్నారు. ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా చదువు ఇతర విషయాల్లో ప్రోత్సాహం అందించాలన్నారు. బాలికలకు ధైర్యాన్ని నింపి, దేశపురోగతికి, విజన్ 2047 సిద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన సురేష్ మాట్లాడుతూ బాలికలు అన్నీ రంగాల్లో ముందున్నారని, బాలికలను తక్కువ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య టెక్నో పాఠశాలల ప్రిన్సిపాల్ చక్రధర్, సాగరిక,. అకడమిక్ డీన్ ఇక్బాల్ , సి- బ్యాచ్ ఇన్ ఛార్జి దుర్గాప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : రిడో స్వచ్ఛంద సేవా సంస్థ గుర్రంకొండ, డాక్టర్ అగర్వాల్ ఈ వైయి క్లినిక్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణులైన డాక్టర్ ఆర్ వి వైష్ణవి, డాక్టర్ వి సౌమ్య ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో రాయల్ మహల్‌లో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రీడో స్వచ్ఛంద సేవ సంస్థ వారు శుక్రవారం తెలిపారు. మండల ప్రజలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించరు. ఈ శిబిరంలో వివిధ పరీక్షలు వారికి తగిన మందులు, మాత్రలు ఉచితంగా అందించనున్నట్లు రీడో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు.

పరిశీలిస్తున్న అగ్ని మాపక అధికారులు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్
ప్రైవేట్ స్కూల్లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి -పుంగనూరు: సీసీ కెమెరాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ ప్రైవేటు స్కూలులో అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన వెళ్లి సందర్శించారు. అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బరాజు కథనం మేరకు.. స్థానిక ఆర్ఆర్ కళ్యాణ మండపం వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూలులో అగ్ని ప్రమాదం సంభవించిందని సమాచారాన్ని అందిందని, వెంటనే స్పందించిన తాము సంఘటనా స్థలానికి వెళ్లామని తెలిపారు. అక్కడ అగ్ని ప్రమాదాన్ని పరిశీలించగా సీసీ కెమెరాలు బాక్స్‌లో షార్ట్ సర్క్యూట్ అయి బాక్స్ వరకు ప్రమాదానికి గురి అయినట్లు గమనించామని తెలిపారు. మిగిలిన ప్రాంతానికి అగ్ని ప్రమాదం వ్యాపించలేదని నష్టం సుమారు 5వేలు వరకు ఉండొచ్చని అంచనాలు వేశారు. ఈ ప్రమాదానికి కారణం విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణమని అంచనా వేశారు.

గంగపుత్ర కార్యవర్గ సభ్యులకు ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారి

గంగపుత్ర కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: గంగపుత్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి రామ్మోహన్ పేర్కొన్నారు. మండలంలోని గంగపుత్ర కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో గంగపుత్ర కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం శుక్రవారం నిర్వమించారు. అధ్యక్షులుగా నాగరాజ, ఉపాధ్యక్షులుగా పీవీ రెడ్డప్ప, కార్యదర్శిగా కేశవులు, డైరెక్టర్లుగా మోహన్ బాబు, రాజేంద్ర, సుభాష్ చంద్రబోస్, శ్రీనివాసులు, ఉమాపతి, చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఈ కార్యవర్గం ఐదు సంవత్సరాలు పాటు కొనసాగుతుందని ప్రభుత్వం నుండి అందే రాయితీలు అందుతుందన్నారు. అనంతరం నియమాక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య అభివృద్ధి అధికారి పుల్లయ్య , విలేజీ ఫిషరీస్ అసిస్టెంట్ గౌరీ, మైఖేల్ పాల్గొన్నారు.

చిత్తూరులో చదివే వారికి ఇక్కడే ఉద్యోగాలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : కూటమి ప్రభుత్వం హయాంలో రాబోయే రోజుల్లో చిత్తూరు అభివృద్ధి చెందుతుందని, చిత్తూరులో చదివే యువతకు చిత్తూరులోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సావిత్రమ్మ కళాశాలలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన యువతకు నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రెండేళ్లలో చిత్తూరు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసినప్పుడు చిత్తూరుకు కంపెనీలు కేటాయించాలని కోరినట్లు చెప్పారు. చిత్తూరు నలువైపులా జాతీయ రహదారులు, ఎక్స్ ప్రెస్ హైవేలు, చెన్నై - బెంగళూరు బుల్లెట్ ట్రైన్లు వస్తున్నాయని ఈ పరిస్థితుల్లో చిత్తూరుకు కంపెనీలు కేటాయించి అభివృద్ధి చేస్తే స్థానిక యువత బెంగళూరు, చెన్నై వంటి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందుతారని వివరించినట్లు చెప్పారు. చిత్తూరులో ఇండస్ట్రియల్ లాజిస్టిక్ పార్క్ పెట్టాలని కోరినట్లు చెప్పారు. ఇదే సమయంలో అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త కొండా నాగేంద్రతో కలిసి న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలో బెంగళూరు తరహాలో టెక్ పార్క్, మాల్స్ వంటివి నిర్మిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా క్యాంపస్ ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయిన విద్యార్థినులకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

పలమనేరులో

పలమనేరు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ , రెవెన్యూ అధికారి , అసిస్టెంట్ ఇంజనీర్ , పురపాలక సంఘ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పుంగనూరు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి, కాంగ్రెస్‌కి తీరని లోటని జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు సజ్జాద్ బాష అన్నారు. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ప్రకటించాలని ఎన్‌డిఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా సర్కిల్లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయూబ్, అల్తాఫ్, ముబారక్, ఫయాజ్, షాన్ వాజ్‌లు పాల్గొన్నారు.

కార్వేటినగరం: కార్వేటినగరంలోని గాండ్ల మిట్ట కూడలి వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వైసిపి నాయకురాలు కృపాలక్ష్మి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ కన్వీనర్ శేఖర్ రాజు పద్మనాభరెడ్డి సుకుమార్ మణి, కృష్ణ యాదవ్, ధనంజయ వర్మ, వేల్ కోరి బాబురెడ్డి, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

కుప్పం టౌన్ : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మన్మోహన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందామని కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. జిల్లా లోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకంతో జరిగే అనర్థాలపై తద్వారా వారి భవిష్యత్తులో ఎదుర్కొనే ఆరోగ్య, చట్టపరమైన ఇబ్బందులకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో కలెక్టర్, ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి నార్కోటిక్ కమిటీ సమావేశం శుక్రవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి పట్టు కొమ్మలైన యువత ను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి పై వుందన్నారు. ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు చట్ట పరంగా అనేక సమస్యలు ఎదుర్కొనే విధంగా దాని ఊబి లోకి వెళ్లిపోతున్నారని దీని నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. చదువు కునే విద్యార్థులు ఇంట్లో కంటే ఎక్కువ సమయం కళాశాలలోనే ఉంటారని విద్యార్థుల ప్రవర్తన వారి నడవడిక పై లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్ లు నిఘా ఉంచాలని ఆదేశించారు. పాఠాలు చెప్పడమే తమ పని అని కాకుండా వారి భవిష్యత్తును దేశానికి ఉపయోగపడేలా తీర్చి దిద్దాల్సిన బాధ్యత కూడా లెక్చరర్లు, ప్రిన్సిపాల్స్‌పై వుందని హితవు పలికారు. మత్తు పదార్థాలకు బానిసై లేదా వాటిని సరఫరా చేస్తున్నట్లు ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలపాలని దీన్ని రహస్యంగా ఉంచుతామని తెలిపారు. కళాశాలలలో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రవర్తనకు సంబంధించిన అంశాలను వారి తల్లి దండ్రులకు తెలపడం తద్వారా వారి భవిష్యత్తు ను మంచిగా తీర్చిదిద్దడంలో మీ పాత్ర కీలకమన్నారు. ఎస్పి మాట్లాడుతూ.. ప్రతి కళాశాలలో వివిధ కళాశాల నిర్వహణకు సంబంధించి, అభివృద్ధికి వివిధ బృందాలు పనిచేస్తాయని, మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారు ఎదుర్కొనే సమస్యలకు సంబంధించి అవగాహన పెంచేలా బృందాలను ఏర్పాటు చేసుకొని పనిచేయాలన్నారు. లెక్చరర్లు, ప్రిన్సిపాల్ విద్యార్థులతో సత్సంబంధాలను ఏర్పరచుకొని వారి ప్రవర్తనను నిశితంగా పరిశీలించాలని తెలిపారు. డ్రగ్స్ కు సంబంధించి సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972కు లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులను జైలుకు పంపకుండా వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి జీవితాన్ని మంచి మార్గం లో వెళ్లేలా కృషి చేస్తామన్నారు. మత్తు పదార్థాలను సేవించనప్పటికీ వాటిని సరఫరా కూడా చట్టరీత్యా నేరమని ఇలాంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. డ్రగ్స్ సరఫరా కి సంబంధించి ఇప్పటివరకు 177 కేసులను నమోదు చేశామని తెలిపారు. వివిధ మార్గాలలో మత్తుపదార్థాలను రవాణా చేస్తున్నారని ఇందుకు సంబంధించి ప్రజలకు ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి, ఆర్ఐఓ , వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలను నియంత్రించాలి: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మాతా, శిశు మరణాల నియంత్రణకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన మెటర్నల్ డెత్ లకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులతో, సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాతృ మరణాలు జరగకుండా ఉండడానికి ఫీల్డ్ సిబ్బంది అయిన ఎంఎల్ హెచ్ పి , ఏ న్ఎం, ఆశాలకు హైరిస్క్ గర్భిణులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వాలని. ప్రతి హైరిస్ గర్భిణిని గుర్తించిన వెంటనే సదరు అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసి ఏఎన్ఎం కు సమాచార మివ్వాలన్నారు. హైరిస్క్ గర్భిణీకి ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలను ఇస్తూ హెచ్ బి ,వెయిట్ ను రిజిస్ట్రేషన్ నుంచి డెలివరీ వరకు మానిటర్ చేస్తూ ఏదైనా లోపాలుంటే వెంటనే ఉన్నత అధికారులకు తెలపాలన్నారు. ప్రతి హైరిస్క్ గర్భిణీని కాన్పుకు వారం ముందే పెద్ద ఆసుపత్రులకు సూపర్వైజర్ ద్వారా పంపాలని, ఈ హైరిస్క్ గర్భిణుల పట్ల డాక్టర్లు కాన్పు అయ్యేవరకు ఫాలో అప్‌లో ఉండాలన్నారు. హైరిస్క్ గర్భిణుల మేనేజ్మెంట్ ఎలా అనేదానిపై డాక్టర్లకు ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. క్షేత్ర స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ లో పనిచేసే వారందరూ ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రులలో హైరిస్క్ గర్భిణులకు అందే సేవలపై అవగాహన కల్పించాలన్నారు. హైరిస్క్ గర్భిణీలను రెఫర్ చేసేటప్పుడు రెఫరల్ స్లిప్పుతో సైన్ చేసి డాక్టర్లు పంపాలి అన్నారు. ఒక నెల లోపల కాన్పు అయ్యే హైరిస్కు గర్భిణుల లిస్టును ఐసిడిఎస్ అధికారులకు పంపాలన్నారు. అధికారులు అందరూ హైరిస్క్ గర్భిణులపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ, సేవలందించినట్లయితే మాతృ మరణాలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు.

నిశిత పరిశీలన నూతన ఆవిష్కరణలకు సోపానం: హెచ్‌ఎం

మాట్లాడుతున్న హెచ్‌ఎం కేశవులు

ప్రజాశక్తి - కార్వేటినగరం : ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే నిశిత పరిశీలనతో నూతన ఆవిష్కరణలకు సోపానంగా చేసుకోవాలని డీఎంపురం హెచ్‌ఎం కేశవులు పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో వాక్సినేషన్లు పెన్సిలీన్, రాబిస్ ఆవిష్కర్త ఫాదర్ ఆఫ్ మైక్రో బయాలజీ లూయీ పాశ్చర్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. సాధారణ ప్రొఫెసర్‌గా ఉండి జీవితంలో కలరా, మశూచి సోకి కోల్పోయిన తన కుమారులను తలుచుకుంటూ కూర్చోకుండా వాటి నుండి ప్రపంచాన్ని కాపాడిన విధానాన్ని సైన్స్ ఉపాధ్యాయులు రాములు, ఢిల్లీబాబు విద్యార్థులకు వివరించారు. శాస్త్ర వేత్తల జీవిత విశేషాలు, ఆవిష్కరణలకు సంబంధించిన కృషిని విద్యార్థులకు తెలిపితే ఎన్నో నూతన ఆవిష్కరణలు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిత, మాలతి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఢిల్లీబాబు, తిరుమల రాజు, చిన్నయ్య చెట్టి, రాములు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఓ వ్యాపార వేత్త తయారే ధ్యేయం: మెప్మా పీడీ

మాట్లాడుతున్న మెప్మా అధికారులు

ప్రజాశక్తి-పలమనేరు: ప్రతి కుటుంబానికి ఓ వ్యాపార వేత్తను తయారు చేయడమే ధ్యేయమని మెప్మా పీడీ రవీంద్ర అన్నారు. పలమనేరు మున్సిపాలిటీలో ఆర్‌పి ల సమీక్షా సమావేశం చిత్తూరు జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టరు డి రవీంద్ర, , పలమనేరు , మునిసిపల్ కమిషనర్, యస్‌వి రమణా రెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి బాబా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ రవీంద్ర మాట్లాడుతూ ప్రతి కుంటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని ఉద్దేశంతో ప్రతి సంఘ సభ్యుల కుటుంబ సంవత్సర ఆదాయం రూ.లక్షకు తగ్గకుండా జీవనోపాధులను మెరుగు పర్చుకోవాలని, ఇందుకు అవసరమైన శిక్షణలు మార్కెటింగ్ సదుపాయం, ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనరు మాట్లాడుతూ పలమనేరు పురపాలక సంఘ పరిధిలో వివిధ రకాలైన సేవలు అందించే వారు ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఎసి, గ్రసర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ , రిపేర్ చేసే వారు, బ్యూటీషియన్ మొదలగు సేవలు అందించే వారికి అందరికీ నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఎన్ఎస్‌డిసి, ఎస్‌డిసి, ఎన్ఎసి ద్వారా ఇచ్చి సర్టిఫికెట్‌తో పాటు అర్హత పొందిన వారికి హోమ్ ట్రయాంగిల్ ప్లాట్ ఫాం ద్వారా వీరిని ఆన్ బోర్డు చేయటం ద్వారా జీవనోపాధి కల్పిస్తామని తెలిపారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి బాబా మాట్లాడుతూ తెలిపిన సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు మెప్మా ఆఫీసులో వారి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే నెల 6వ తేదీ పురపాలక సంఘంలో సర్వీస్ ప్రొవైడర్స్ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహిస్తామని, అర్హత గల అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్సు ఫొటోలు 2 తీసుకుని హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు పలమనేరు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి బాబా ను కాంటాక్ట్ నంబర్ : 8639649124ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఘనంగా బిసిఎన్ జన్మదిన వేడుకలు

విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బిసి నాగరాజు

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం పట్టణంలో బిసిఎన్ విద్యా సంస్థల అధినేత బిసి నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బిసిఎన్ విద్యా సంస్థల వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు విద్యాసంస్థల అధ్యక్షులను ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల, పిఈఎస్ వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 50 మంది రక్తదానం చేయగా, వందమంది రక్త పరీక్షలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. రామకుప్పం మండలం విజలాపురం గ్రామంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో నూతనంగా నిర్మించిన భౌతిక, రసాయన ప్రయోగశాలలకు అవసరమైన పరికరాలను విరాళంగా అందించారు. అంతేకాకుండా బిసిఎన్ విద్యాసంస్థల సిబ్బందికి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమాను యాక్సిస్ బ్యాంకు ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

వెయ్యి లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం
కర్ణాటక మద్యం సీజ్

ప్రజాశక్తి -పుంగనూరు: నాటు సారా తయారీ కోసం ఉంచిన వెయ్యి లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు, 20 లీటర్లు నాటు సారాను సీజ్ చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కే సురేష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు ఎన్‌ఫోర్సుమెంటు ఇన్‌స్పెక్టర్ జవహర్ బాబు, ఈఎస్‌టిఎఫ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో విస్తృత దాడులు నిర్వహించినట్లు చెప్పారు. దాడులలో పుంగనూరు మండలం నల్లగుట్లపల్లి తండా, పత్రపల్లి తండా పరిసరాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వెయ్యి లీటర్లు బెల్లం పూట ధ్వంసం చేశారు. అలాగే 20 లీటర్లు నాటు సారాను సీజ్ చేసి పెద్ద తండా కు చెందిన బుక్యేబాబు నాయక్, వత్రపల్లి తండాకు చెందిన మునెమ్మలను అరెస్టు చేసి రిమాండుకు తరలినట్లు చెప్పారు. పెద్దపంజాణి మండలం చీకలదీన్ని గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన కర్ణాటక మద్యం 40 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసి అదే గ్రామానికి చెందిన జి శివశంకర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. ఈ దాడులలో సబ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం గౌడ్, ఢిల్లీ బాబు, నాగరాజు, కానిస్టేబుల్ వెంకటేష్, చలపతి, నరేందర్ రెడ్డి, వినోద్, దొరబాబు, చక్రి నాయక్, దశరథ, కిషోర్‌లు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండలంలోని తగ్గవారిపల్లి దండుమారం ఆలయంలో గురు శక్తి కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఓం శక్తి భక్తులకు శుక్రవారం అన్నదానం చేశారు. దండు మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఓం శక్తి ఇరుముడి కట్టి శనివారం బయలుదేరి ఆదివారం రోజు ఇరుముడి చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు, కోటేశ్వరమ్మ, కవిత, రూప, విజయ్ , రెడ్డి పలువురు ఓం శక్తి భక్తులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా పాఠశాలకు పలు అవార్డులు

అవార్డు స్వీకరిస్తున్న సిబిఎస్‌సి పాఠశాల ప్రతినిధి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల పరిధిలోని మదర్ థెరిసా సిబిఎస్‌సి పాఠశాల పలు జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ డేవిడ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఈటి టెక్ ఎక్స్, స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు 2024లో మదర్ థెరిసా స్కూల్ సీబీఎస్సీ ఉత్తమ అకడమిక్ ఎక్సలెన్స్ స్కూల్, బెస్ట్ ఎమర్జెంట్ స్కూల్, బెస్ట్ హ్యాపీనెస్ కోషియంట్ స్కూల్ కేటగిరీలలో నామినేట్ అయినందుకు, ఎంపిక చేసినందుకు మదర్ థెరీసా పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ హైదరాబాదు హైటెక్ సిటీ లో నిర్వహించిన జాతీయ స్థాయి పాఠశాలల్లో 500 పాఠశాలలు పాల్గొనగా మదర్ థెరీసా పాఠశాల ఈ గౌరవాన్ని దక్కించు కున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, సమాజంలో విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి నాణ్యమైన విలువలతో కూడిన విద్యా విజ్ఞాన సదుపాయాలను అందిస్తూ సమాజంలో ఒక వ్యక్తిగా విలువలతో కూడిన వృత్తిని ఎంచుకునే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దడమే తమ విద్యా సంస్థల ధ్యేయమని అందుకోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డేవిడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కరస్పాండెంట్ కు అభినందనలు తెలిపారు.

వీధి లైట్లు ఏర్పాటు

వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - సోమల: సోమల పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో వీధి దీపాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి మజాహర్ అన్నారు. శుక్రవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని హరిజనవాడ అడుసుపల్లి గుంత చెరువుపల్లి ఉండ్రివారిపల్లి చిన్న సోమల గన్నవారిపల్లి దిద్దివారిపల్లి రాజీవ్ నగర్ కాలనీ గ్రామాలలో మూడు రోజులుగా మరమ్మతులకు గురైన బల్బులను మార్చడం, నూతన బల్బులను బిగించామని తెలిపారు. దీంతో వీధులు కాంతివంతంగా రాత్రి వేళల్లో ప్రకాశిస్తూ ప్రజలకు రాకపోకలు సాగించేందు కు సౌకర్యంగా వుంటుందని తెలిపారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాల సేవలు అందించే వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రకాలైన సేవలో అనగా ప్లంబర్, ఎలక్ట్రిషన్, ఏసీ రిపేరు, కార్పెంటరీ, గిజర్ రిపేరు, టీవీ రిపేరు, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, రిపేరు చేసేవారు, బ్యూటిషన్ (పురుషులు, స్త్రీలు) తదితర సేవలు అందించే వారికి అందరికీ నైపుణ్య అభివృద్ధిపై ఎన్ఎస్‌డిసి ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ తో పాటు అర్హత పొందిన వారికి హోమ్ ట్రయాంగిల్ ప్లాట్‌ఫాం ద్వారా వీరికి జీవనోపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ సేవలు అందించే ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 28 నుండి 30 వరకు పుంగనూరు మున్సిపాలిటీ మెప్మా కార్యాలయంలో సంప్రదించాలన్నారు . వివరాలు నమోదు చేసుకోవడానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జిరాక్సు తో మెప్మా సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

పచ్చ కామెర్లపై అవగాహన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వెజ్జుపల్లిగ్రామంలో ప్రజలకు పచ్చ కామెర్లు వ్యాధిపై శుక్రవారం అవగాహన కల్పించామని డాక్టర్ దుర్గాదేవి తెలిపారు. వెజ్జుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో నీటి ట్యాంకును పరిశీలించామన్నారు. అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్ల సలహా మేరకు మందులు వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శ్రీనివాసులు, సర్పంచ్ హరి ప్రసాద్ రెడ్డి వైద్య సిబ్బంది శైల, ధర్మేంద్ర, మాలతి, ఈశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపు కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : కుప్పం పట్టణం కొత్తపేట సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపు నిర్వహణను కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో నూతనంగా తీసుకువచ్చిన అపార్ నమోదుకు ఆధార్, జన్మ ధృవీకరణ పత్రం తప్పనిసరి అని తెలిపారు. ఆధార్ లో తప్పులను సవరించడానికి వీలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం కుప్పంలో ప్రత్యేక ఆధార్ క్యాంపు లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'సూర్య ఘర్'తో ప్రతి ఇంటికీ ఆర్థిక స్వావలంబన: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: సూర్య ఘర్'తో ప్రతి ఇంటికీ ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆర్డీఓ లు, తహశీల్దారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు లతో సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకంపై జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డిఆర్ఓ కె మోహన్ కుమార్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటా సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకంతో ఆర్థిక స్వావలంబన వెలుగులు నిండాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద రూ.2లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. రూ.20 వేలు లబ్ధిదారు వాటా పోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చున్నారు. 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందొచ్చని తెలిపారు. అవసరాలకు సరిపోయాక, మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా యూనిట్‌కు రూ.2.09 ఆదాయం పొందొచ్చన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత్ విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటు చేస్తామన్నారు. సొంత ఇల్లు, విద్యుత్ కనెక్షన్ ఉన్నవారెవరైనా సూర్య ఘర్ వెబ్‌సైట్‌లో సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చున్నారు. ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ భాగంగా అవసరమైన ప్రభుత్వ భూమిని గుర్తించే ప్రక్రియను తహశీల్దార్ చేపట్టాలన్నారు.